వరద బాధితులకు పీఏసీఎస్ చైర్మన్ల విరాళం

ఎమ్మెల్యే పద్మావతికి విరాళాల చెక్కులు అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్లు

కోదాడ రూరల్, అక్టోబర్ 7 : కోదాడ మండల పరిధిలోని పీఏసీఎస్ చైర్మన్లు సోమవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని హైదరాబాద్‌లోని వారి గృహంలో కలిసి వరద బాధితుల కోసం విరాలం అందించారు. ప్రతి సొసైటీ నుంచి రూ. 10వేల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండ సైదయ్య, కోదాడ, కాపుగల్లు, ఎర్రవరం, చిమిర్యాల పీఏసీఎస్ చైర్మన్లు ఓ.శ్రీనివాస్‌రెడ్డి, నంబూరి సూర్యం, నల జాల శ్రీనివాస్‌రావు, కొత్త రఘుపతిరావు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో నెలనెలా ఆదాయం

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

అర్వపల్లి, అక్టోబరు 7 : ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం, పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు తెలిపారు. మండల పరిధిలోని అడివేముల స్టేజీ వద్ద సోమవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటలను సాగు చేస్తే రైతులు నెలనెలా ఆదాయం పొందొచ్చని చెప్పారు. ఆయిల్ పామ్ తోట నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. అర్వపల్లి, నాగారం మండలం రైతులు పంట సాగుపై సందేహాల నివృత్తి కోసం కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు 8639087839 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలోరైతులు, బంటు యాదగిరి, వెంకన్న, లింగరాజు, జానయ్య, సైదులు, అంజిరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

డయేరియా నివారణ చర్యలు పాటించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్

మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్

చింతలపాలెం, అక్టోబర్ 7 : డయేరియా నివారణ చర్యలు తప్పక పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేశారు. పలు వీధులను తిరిగి పరిశీలించారు. గ్రామంలో పంచాయితీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, ఆహార పదార్థాలు కలుషితం కావడం వల్ల డయేరియా సోకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సచిన్, సీహెచ్‌ఓ వినోద్, సబ్ యూనిట్ ఆఫీస్ సూరి, డీపీఎంఓ అమర్, ఏఎన్ఎం నాగకళ్యాణి, హెల్త్ అసిస్టెంట్లు రాములు, వెంకటేశ్వర్లు, సైదులు, సునీత, సువర్ణకుమారి, రమణ,విజయలక్ష్మి, స్వరూప, గాయత్రి, , కళ్యాణి, ఆశ కార్యకర్తలు నిర్మల జ్యోతి, విజయకుమారి, సరోజ, నిర్మల పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంతో లాభాలు

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వివరిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

నడిగూడెం, అక్టోబరు 7 : సమీకృత వ్యవసాయంతో లాభాలు సాధించవచ్చని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి. నరేశ్, ఎ.కిరణ్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై వృత్తి నైపుణ్య శిక్షణలో భాగంగా మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సమీకృత వ్యవసాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ సిరిపురం గ్రామానికి చెందిన శేషుకుమార్ 1.5 ఎకరంలో ప్రకృతి పద్ధతిలో వ్యవసాయ ఉద్యాన పంటలు, గొర్రెలు, గడ్డి జాతి పంటలు, పండ్ల తోటల్లో సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించి ఆదాయాన్ని సాధిస్తున్నారని పేర్కొన్నారు. జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్, వర్మీ కంపోస్టు తయారు చేసుకొని భూసారం పెంచుకోవచ్చని చెప్పారు. ప్రకృతి పద్ధతిలో వివిధ రకాల కషాయలు ద్వారా చీడపీడలను నివారించవచ్చని తెలిపారు. వివరించారు. ఈ క్షేత్రంలో చేసే ప్రకృతి పద్ధతులను అభ్యుదయ ప్రకృతి రైతు వి. శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.రేణుక, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎం. గోపయ్య, రైతులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీరయ్య, 45 మంది రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హుజూర్‌నగర్ రూరల్, అక్టోబర్7 : మండలంలోని లింగగిరి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో 2007-08లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం అనాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, శ్రీను, విద్యార్థులు చిలక వీరయ్య, మహేశ్ ,రామనాథం, రెహానా, సౌజన్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డెత్ సర్టిఫికెట్ పోయినది

మోదుగు వెంకమ్మ, తండ్రి మారయ్య, గ్రామం, మం॥ చండూరు, జిల్లా నల్లగొండ మరణ ధృవీకరణ పత్రం No.49/D/2019 చండూర్‌లో మోటారు వాహనంపై MRO ఆఫీసుకు వెళుతుండగా మార్గమధ్యలో పోయింది. దొరికినవారు సంప్ర॥9100665674.

NLG-

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.

NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

మీకు సమీపంలోని: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట , అక్టోబర్ 7 : కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి విధిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు చేసే విధంగా చూడాలన్నారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు చేయకపోతే సంబంధిత అధికారి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. మండలాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలును క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజవాణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 59 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖలకు పంపించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ కోటాచలం, డీటీడీఓ శంకర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో 27న మహా రుద్రాభిషేకం

నేరేడుచర్లలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నేరేడుచర్ల/హుజూర్‌నగర్, అక్టోబర్ 7 : ఈ నెల 27న హుజూర్ నగర్ ఎన్ఎస్పీ క్యాంప్ కార్యాలయ ఆవరణలో లోక కళ్యాణార్థం ఎనిమిది అడుగుల శివలింగానికి నిర్వహించే మహా రుద్రాభిషేకాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం, హుజూర్‌నగర్, నేరేడుచర్లలో నిర్వాహకులు ఓరుగంటి నాగేశ్వర్ రావు, కీతా సుధాకర్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగసాధువుల చేత మహా భస్మాభిషేకం, లక్ష రుద్రాభిషేకం, మంత్ర పుష్పము, నీరాజనాలు, జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎడ్ల విజయ్, బెల్లం కొండ అమర్, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రాంమోహన్ రావు, పాల్వాయి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షులు మాశెట్టి సైదయ్య, గోళ్ల సుధాకర్, సోమప్ప ఆలయ కమిటీ వైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుపై హర్షం

తిరుమలగిరి, అక్టోబర్ 7 : మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు పట్ల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్సోజు నరేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 19 స్కూళ్లు మంజూరు కాగా తిరుమలగిరి మండలం తొండ గ్రామం పరిధిలో సుమారు 20 ఎకరాల్లో స్కూల్ ఏర్పాటు చేయనుండడంపై ఆయన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనను నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి

తుంగతుర్తి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం విద్యా, వైద్యం, రవాణా రంగాల్లో వెనుకబడి అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఎన్ని ప్రభుత్వాలు మారినా తుంగతుర్తి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మండలంలో ప్రభుత్వ భూమి లేదనే సాకుతో తొండలో నిర్మించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారని, మండల పరిధిలోని కర్విరాల కొత్త గూడెం గ్రామంలో 365 జాతీయ రహదారికి ఆనుకొని 20నుంచి 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. బొంకూరి మల్లేశ్, కొండగడుపుల వెంకటేశ్, మల్లికార్జున్, సురేశ్, శ్రీను పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి : మాట్లాడుతున్న తాసీల్దార్ హరిప్రసాద్

చిలుకూరు, అక్టోబరు 7 : మండలంలో వరి కోతలు వచ్చే సరికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తాసీల్దార్ ధృవకుమార్ సూచించారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వ్యవసాయ, రెవెన్యూ , మండల సమాఖ్య అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండల పరిధిలోని కొండాపురం, చిలుకూరు గ్రామాల్లో ఐకేపీల ఆధ్వర్యంలో, పాలెన్నారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డిప్యూటీ తాసీల్దార్ కరుణ శ్రీ, ఆర్ ఐలు, మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, ఏఓ శ్రీధర్, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, మండల సమాఖ్య ఏపీఎం దుర్గాప్రసాద్, సీసీలు కందుకూరి గురుమూర్తి, స్వరూప పాల్గొన్నారు.

తిరుమలగిరి : రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తాసీల్దారు హరిప్రసాద్ తెలిపారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం కొనుగోలు కేంద్రాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అవసరం ఉన్న చోట్ల సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపీడీఓ లాజర్, ఎస్ఐ సురేశ్, ఏపీఎం సైదులు, పీఏసీఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు : మాట్లాడుతున్న తాసీల్దార్ ధృవకుమార్

మఠంపల్లి : వానకాలంలో పండించే సన్నవరి ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనంగా బోనస్ ప్రభుత్వం ఇస్తుందని తాసీల్దార్ మంగా రాథోడ్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వానే మాట్లాడుతూ మండలంలో 29గ్రామ పంచాయతీలకుగానూ పీఏసీఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు ధాన్యం కేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఏపీఎం సౌజన్య, ఏఈఓలు భవన్, శ్రావ్య, సునీత, సీఈఓ తిరపతయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

తుంగతుర్తి : మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులు

తుంగతుర్తి, అక్టోబర్ 7 : మండల పరిధిలోని వెలుగుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 2004-05లో పదో తరగతి చదివిన విద్యార్థులు తమతో చదువుకున్న స్నేహితుడు షేక్ నబీపాషా ఇటీవల మరణించడంతో అండగా నిలిచారు. ఈమేరకు వారు సోమవారం స్నేహితుడి భార్య షేక్ మున్నీకి రూ.30వేల ఆర్థిక సాయం అందజేశారు. నబీపాషాకు ముగ్గురు కుమార్తెలు ఉండటంతో కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లం లింగయ్య, ప్రభాకర్, అజ్జు, కరుణాకర్, ఉప్పలయ్య, రవీందర్ ఉన్నారు.

రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్

గరిడేపల్లి : గరిడేపల్లికి చెందిన చిక్కుల నాగరాజు ఆరు సంవత్సరాల క్రితం ప్రమాదంలో మృతి చెందడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు (2004-05 విద్యార్థులు) రూ.50వేలను మృతుడి భార్య పద్మ, కూతురు హైందవి పేరు మీద పోస్టాఫీసులో ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు. ఆర్థిక సహకారం అందించడంపట్ల నాగరాజు కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం నిల్వలపై తనిఖీ

చివ్వెంల, అక్టోబర్ 7 : దురాజ్‌పల్లి శివారులో గల రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ దాబాలో సోమవారం నిల్వ ఉంచిన బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు, పోలీసులు గుర్తించారు. దాబాలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో అధికారులు, పోలీసులు తనిఖీలు చేశారు. ప్రాథమిక విచారణలో అవి పీడీఎస్ బియ్యం కావని, శాంపిల్స్ సేకరించి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయానికి పంపినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ నాగలక్ష్మి తెలిపారు.

సారా పట్టివేత

చింతలపాలెం, అక్టోబర్ 7 : మండల పరిధిలోని ఎర్రకుంట తండాలోని దరావత్ శాంతి ఇంట్లో సోమవారం 2 లీటర్ల సారా పట్టుబడినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. సారాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేశామని చెప్పారు. సారాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లక్ష్మణ్ రాథోడ్

సూర్యాపేట లీగల్, అక్టోబర్ 7 : సూర్యాపేట అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కె.లక్ష్మణ్ రాథోడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు నాంపల్లి సీఐడీ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేసి పదోన్నతిపై సూర్యాపేటకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన అఖిల పదోన్నతిపై వెళ్లారు.

ఇసుక నూతనవిధానంపై శిక్షణ

తిరుమలగిరి, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఇసుక విధానం, ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్‌పై తాసీల్దార్ కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. కమర్షియల్ ట్రాక్టర్ యజమానులకు ఈ విధానంపై తాసీల్దార్ హరిప్రసాద్ అవగాహన కల్పించారు. ట్రాక్టర్ యజమానులు ఇసుక సొసైటీ సూర్యాపేట పేర రూ.20 వేల డీడీ తీయాల్సి ఉంటుందని, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్స్, యజమాని బ్యాంక్ అకౌంట్, ఆధార్, ఇన్సూరెన్స్ పేపర్స్, ఫొల్యూషన్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు. మొదటగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి పేర్లను క్రమ సంఖ్య ప్రకారం నమోదు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో కమర్షియల్ ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి : బీఆర్ఎస్

పాలకవీడు, అక్టోబర్7 : రైతు భరోసా నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకట రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వానకాలం సాగు ప్రారంభమై చాలాకాలం అయినా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు.

తిరుమలగిరి పాలబస్తీ కమిటీ ఎన్నిక

తిరుమలగిరి, అక్టోబర్ 7 : తిరుమలగిరి పాల బస్తీ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పులిమామిడి నరేశ్, ఉపాధ్యక్షుడిగా కాసాని శ్యామ్, ప్రధానకార్యదర్శిగా స్వాతి సోమేశ్వర్, కోశాధికారిగా ఎంగోజు మహేందర్, సహాయ కార్యదర్శిగా బొమ్మిడి శివనాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గూడూరు విజయ్, సరిగిరి సోమరాజు, గౌరవ అధ్యక్షుడుగా ఆరాని సోమరాజుతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరాని భిక్షపతి, సోమరాజు, పి.భిక్షం, ఆదీల్, జహీర్, శ్రీనివాస్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తిరుమలగిరి, అక్టోబర్ 7 : తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే మందుల సామేల్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలకు గ్రౌండ్ ఫ్లోరింగ్

మఠంపల్లి, అక్టోబర్ 7 : మఠంపల్లి సాగర్ సిమెంట్స్ సహకారంతో రూ. 3.30 లక్షలతో మఠంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రౌండ్ ఫ్లోరింగ్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులు తీర్చేందుకు గ్రౌండ్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదూరి కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల సీతారామయ్య వర్ధంతి

గరిడేపల్లి, అక్టోబర్ 7 : మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ మేదరమెట్ల సీతారామయ్య 27వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు పారేపల్లి శేఖర్‌రావు, ఏనాల సోమయ్య, షేక్ యాకూబ్, పల్లె వెంకట్‌రెడ్డి, సైదులు, పఠాన్, మైబెల్లి, మట్టయ్య, సుశీల, లక్ష్మయ్య, పుట్టల లక్ష్మమ్మ, సారెడ్డి సైదిరెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీశైలంయాదవ్‌ను సన్మానిస్తున్న ఈఓ కొండారెడ్డి

మేళ్లచెర్వు, అక్టోబర్ 7 : స్థానిక స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంభువుడికి పంచామృతాభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి అజయ్‌రెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు చిన్న శ్రీశైలంయాదవ్ సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈఓ కొండారెడ్డి ఆయనను స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. ఆయన వెంట యాదవ సంఘం నాయకులు గురవయ్య, శంకర్ ఉన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై కళాజాత ప్రదర్శన

అర్వపల్లి : నాణ్య తండాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

మద్దిరాల, అక్టోబర్ 7 : మండలంలోని కుక్కడం గ్రామంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై మద్దిరాల పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం కళాజాత ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తు లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏటీఎం, పిన్, ఓటీపీ, బ్యాంక్ ఖాతా నంబర్లు ఎవరికి షేర్ చేయకూడదని తెలిపారు. మత్తు పదార్థాలు కొనుగోలు చేసినా, అమ్మిన కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, హోంగార్డు వెంకన్న, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

ఆటపాటలతో అవగాహన

మద్దిరాల : కుక్కడంలో పోలీస్ కళాబృందం ప్రదర్శన

అర్వపల్లి, అక్టోబరు 7 : ప్రకృతిని ఎలా పరిరక్షించాలి, వ్యక్తిగతంగా మనుషులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు ఆటపాట ద్వారా అవగాహన కల్పించారు. మండల పరిధిలోని నాణ్యాతండాలో మాదకద్రవ్యాల నిషేధం, ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ ఈర్ల సైదులు, జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, శంకర్, ఉదయ్, వేణు, శ్రీకాంత్, ఉపేందర్, మంజుల పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలి

సూర్యాపేటలో ఇజ్రాయిల్ దేశ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 7 : అమెరికన్ సామ్రాజ్యవాదుల అండ చేసుకొని ఇజ్రాయిల్ బరి తెగించి పాలస్తీనాపై చేస్తున్న దాడిని ప్రపంచ శాంతి కాముకులు ముక్త కంఠంతో ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి నజీర్, సీపీఐఎంఎల్ నాయకులు గంట నాగయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బె